# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

*********************************************************************************************



*********************************************************************************************

"శ్రీనివాస కళ్యాణం" - 3వ పేజీలో; పి. ఎస్. నారాయణస్వామి కచ్చేరీ; (12వ పేజీలో) సత్యనారాయణ పూజ - 12వ పేజీలో

*********************************************************************************************

TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREST DRIVE
MORRISTOWN, N.J. 07960

FIRST CLASS

KILMER FACILITY, NJ 088
MAY 2 -PM 1984

Pearl Buck USA 5c

Carl Schurz

CREDIT UNION ACT OF 1934 E PLURIBUS UNUM USA 20c

MAY 1984

# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

సంపుటి: 1 మే 1984 సంచిక: 5



BOARD OF TRUSTEES 1983-'85

**PRESIDENT**
Dr. Rama K. Jonnada
(201)267-1764

**VICE-PRESIDENT**
Mrs. Bharathi Kondisetty
(201) 328-0759

**SECRETARY**
Mr. Ram Ammanamanchi
(212) 565-8199

**TREASURER**
Dr. Murali K. Akkapeddi
(201) 267-7424

**DIRECTORS**

**Cultural**
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

**Educational**
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

**Literary**
Dr. K.V. Rao
(212) 886-4647

**Philanthrophic**
Dr. Raja Rao Bandaru
(201) 351-3945

**Social**
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292


## మా మాట

ఏప్రిల్ 7న జరిగిన రక్తాక్షి యుగాది పండుగ మీ అందరి సహకారముతో జయప్రదముగా జరిగినది. ఈ కార్యక్రమములో 40 మంది పిల్లలు పాల్గొన్నారు. ఆరోజున్న youth committee (12-18yrs children) కలుసుకుని వారు వేసవిలోని కార్యక్రమములను గూర్చి చర్చించుకొన్నారు. మీ సహాయ సహకారములతో మన పిల్లల ఉత్సాహాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించుటకు ప్రయత్నిస్తాము. మే 12న న్యూజెర్సీలో శ్రీ P.S. నారాయణస్వామి కచ్చేరిని, మే 19న సత్యనారాయణ పూజను న్యూయార్క్ హిందూ దేవాలయములో జరుపుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. వివరములకు ఈ పత్రిక ఆఖరుపేజీ చూడండి.

ఉగాదిరోజున ఎన్నికయిన నూతన కార్యవర్గము ఈ సంస్థను అభివృద్ధి చేయుటకు చేసే ప్రయత్నములలో మీ అండదండలు లభిస్తవని ఆశిస్తూ — రామకృష్ణ జొన్నాడ.

---

ఏప్రిల్ 7న జరిగిన సర్వసభ్యసమావేశములో మన రాజ్యాంగమును, BY-LAWS ను సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించారు. ఆరోజున అందరికీ BY-LAWS ఇవ్వబడినాయి. అందులో రెండు సవరణలను సభ్యులు ఆమోదించారు. అవి.

ARTICLE IX env: ADD at the end of "alter and repeal by laws" "and obtain the approval of The General Members."

ARTICLE: Amendments to the Constitution: Amendments to the Certificate of Incorporation shall be made by the consent of 2/3 of the membership of good standing only.

మీకు మన certificate of Incorporation and/or by laws copy కావలసిన యెడల "రామకృష్ణ జొన్నాడ" గారిని సంప్రదించండి.

---

ఇంతవరకు సభ్యులు కానివారు సభ్యత్వము తీసుకొనవలెనని కోరుతున్నాము. మీ సభ్యత్వపు రుసుములో అధిక భాగము మన సమితి వార్తలు తెలియజేయుటకు, ఈ జ్యోతిని మీకు చేర్చుటకు వ్యయమవుతుంది. త్వరలో సభ్యత్వము స్వీకరించండి. ——

---

ఈ పత్రికలోని కొన్ని రచనలు శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మగారు, ఆంధ్రజ్యోతి వారపత్రిక అధికారులు సమర్పించినవి. వారికి మా ధన్యవాదములు

---

స్థలాభావమువల్ల "మన ఆంధ్రప్రదేశ్" జిల్లాల వృత్తాంతము ప్రచురింపబడలేదు. వచ్చేసంచికలో చూడండి. —— సం॥

## కృష్ణా:

ఎంత హాయి నీ మురళీరవము
నీ పాద సేవ పరమానందము ॥
పద్మనయనా పన్నగశయనా
పరుగిడి రావోయీ నా చెంతకు ॥
నీ ప్రేమానురాగములో నిలచిన
మనసును
నీవే చూపరా నిత్యానందము ॥కృ॥

— శ్రీమతి రాణి ఉంబ
ఫ్లషింగ్, న్యూయార్క్


సంపాదకుడు: డా. కిడాంబి రఘునాథ్
EDITOR: DR. KIDAMBI RAGHUNATH
(201)463-0876



(212) 565-6516 OPEN 7 DAYS

ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

01845128

ఉత్తర అమెరికా తెలుగు సంఘ సాంస్కృతిక విభాగము సగర్వంగా, వినమ్రంగా సమర్పించు
మదరాసు కూచిపూడి ఆర్ట్ అకాడెమీ ద్వారా శ్రీ వెంపటి చిన్న సత్యం ఆధ్వర్యంలో
రసవత్తర నృత్యనాటిక

# శ్రీనివాస కళ్యాణం

(రచన: శ్రీ ఎస్. వి. భుజంగరాయశర్మ)

JUNE 23RD, 1984, శనివారం సాయంత్రము 6 గంటలకు, EAST BRUNSWICK HIGH SCHOOL, EAST BRUNSWICK, NEW JERSEY లో: పూర్తి వివరములు వచ్చే సంచికలో, ఇంతలోపుల (201) 813-2420 (212) 886-4647 లను పిలవండి.

"పూర్తిగా తెలుగులది అనదగ్గ ఈ కూచిపూడి నృత్య కళను శ్రీ వెంపటి చిన్నసత్యం బృందం వారు ప్రపంచము లో నలుదిశలా వ్యాపింప చేయుచున్నారు. ఆయనకు, ఆయన బృందమునకు చేయూత నొసగడం మన ధర్మం. ఈ నృత్యనాటిక మనది అని సగర్వంగా చెప్పుకొని ఇతర దేశీయులకు, మన అమెరికను స్నేహితులకు చూపింపతగ్గది. ఇటువంటి సదవకాశమును జారవిడుచుకోకండి. తరతరముల నుండి, ఎన్నో అవాంతరములకు, అడ్డంకులకు లొంగకుండా ఈ కూచిపూడి నృత్య విధానము అభివృద్ధి చెందుతున్నది. దీని వ్యాప్తికి తోడ్పడండి. ఈ బృందంలో 25 మంది కళాకారులు వున్నారు. గానం శ్రీయుతులు బి. గోపాలం శ్రీ లోకనాథ శర్మ శ్రీమతి వి.బి. కనకదుర్గ. వాషింగ్టను నాక్స్‌వుడ్ హైస్కూల్లో ప్రదర్శించినప్పుడు ప్రేక్షకులు తమను తామే మరచిపోయారనడం లో అతిశయోక్తి లేదు. రెండున్నర గంటలు సేపు ఆబాల గోపాలం తన్మయత్వం చెందారు. మీరూ, మీ స్నేహితులతో కలిసి యీ నృత్యనాటికను తిలకించి, ఈ కళా వ్యాప్తికి దోహదం చేయగలరని నా ఆశ . . . . . . . . కె.వి."

ఈ పర్యటనానంతరం శ్రీ వెంపటి చిన్నసత్యంగారు ఒకమాసంపాటు (July) Central Jersey, Pittsburgh ప్రాంతములలో కూచిపూడి నృత్య తర్ఫీదును యివ్వబోతున్నారు.
వివరములకు: డా. కే.వి. రావు (212) 886-4647, డా. జి.వి. రావు (412) 539-3269.

THE TOUR SPONSORED BY TELUGU ASSOCIATION OF NORTH AMERICA & S.V. TEMPLE, PITTSBURGH, PA.

HOME VIEWING HAPPINESS FROM

hvi
Home Video (India) Pvt. Ltd.

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

018451284

GREETINGS

FOR

THE TELUGU FINE ARTS SOCIETY

from

G O M A C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496 11 A.M. - 5 P.M.

(212) 478-9208 7 A.M. - 9 A.M.

018451284

# హింసా రచన

... పాపినేని శివశంకర్

**హాస్పిటల్ అంటే నా కసహ్యం. అక్కడ రోగులు ఏ మహాశక్తి చేతుల్లోనో గిజగిజలాడుతున్నట్టు కనిపిస్తుంది నాకు. అక్కడ రకరకాల వ్యాధులు మనిషిని పీడించే దృశ్యం కనిపిస్తుంది.**

అక్కడ మృత్యువు కనిపిస్తుంది. బతుకులోని భయంకరత్వం కనిపిస్తుంది. అందుకే హాస్పిటల్ అంటే నా కసహ్యం. కానీ నా భార్యకి జాండిస్ వచ్చినప్పుడు హాస్పిటల్ కి వెళ్ళక తప్పలేదు. జాండిస్ కేసుల్ని ట్రీట్ చెయ్యడంలో డాక్టర్ పరశురామయ్య ప్రసిద్ధుడని తెలిసి ఆయన వద్దకి వెళ్ళాం.

శాంతీ నర్సింగ్ హోమ్ పట్నానికి పెడగా ఓ చివరన ఉంది. అక్కణ్ణించి పొలాలు మొదలవుతాయి. టౌనుకి అంత దూరంగా అంత పెద్ద హాస్పిటల్ ఎందుకు కట్టించాడో ఆ డాక్టరుకే తెలియాలి. మేం వెళ్ళేసరికి కన్సల్టింగ్ రూం దగ్గర హడావుడిగా వుంది. సాధారణంగా దీర్ఘ రోగులే ఆ హాస్పిటల్‌కి ఎక్కువగా వస్తుంటారు. ఒక కాంపౌండరూ మరో నర్సూ అటూ ఇటూ తిరుగుతున్నారు. దాదాపుగా అరగంట తర్వాత మాకు ప్రవేశం దొరికింది.. డాక్టర్ అప్పుడే బేసిన్‌లో చేతులు కడుక్కుని తువ్వాలుతో తుడుచుకుంటున్నాడు. మేం విష్ చేశాక రివ్వాల్వింగ్ ఛైర్‌లో కూర్చుని మమ్మల్ని కూర్చోమని సైగ చేశాడు. డాక్టర్ పరశురామయ్యకి ఏభై ఏళ్ళలోపుండొచ్చు. తెల్లగా బొద్దుగా వున్నాడు. అప్పుడే తీసిన బ్లేడులా చురుగ్గా వున్నాడు. అప్పుడే కోసిన టొమాటోలా తాజాగా వున్నాడు. తల అక్కడక్కడా నెరిసింది. ముఖం ప్రసన్నంగా వుంది. ఆయన్ని చూసీ చూడగానే సద్భావం కలిగింది నాకు. పరీక్ష చేసిన తర్వాత మమ్మల్ని సూటిగా అడిగాడు.

"ఇంత ముదిరిపోయేదాకా ఏంచేస్తున్నారు ట్రీట్‌మెంటు తీసుకోకుండా?"

ఇంతకుముందు మరో డాక్టర్‌కి చూపించినట్టు చెప్పాను నేను.

"ఎవరికో చూపించినట్టు చెబుతారేం? టౌన్‌లో జాండిస్ స్పెషలిస్టులు ఎవరో తెలీదా మీకు? ఆల్‌రైట్. ముందీ పరీక్షలు చేయించుకురండి" అని అధికారపూర్వకంగా అన్నాడు డాక్టర్.

యూరిన్ టెస్ట్, బ్లడ్ టెస్ట్, ఎల్.ఎఫ్.టి. వగైరా పరీక్షలు ముగించుకుని రిపోర్టుల్తో మళ్ళీ ఆయన వద్దకు వచ్చాం. రిపోర్టులన్నీ ఒకసారి తిరగేశాడు.

"మైగాడ్! ఎల్.ఎఫ్.టి. ఫిఫ్టీన్ మిల్లీగ్రామ్స్ చూపిస్తోంది. వెరీ హై. ఇమ్మీడియెట్‌గా హాస్పిటల్‌లో అడ్మిట్ కండి. జాగ్రత్తగా ట్రీట్ చెయ్యాలి. తగ్గడానికి ఎన్నాళ్ళు పడుతుందో ఇప్పుడే చెప్పలేను. బట్, డోంట్ వర్రీ. యూ విల్ బి ఆల్‌రైట్" అన్నాడు నా భార్యనుద్దేశించి.

సుగుణ ఆందోళనపడుతున్నట్టు కనిపిస్తోంది. డాక్టర్ మాటలకి యాంత్రికంగా తల వూపింది. నేను భుజం తట్టాను భయపడవద్దన్నట్టు. కానీ నాకూ లోలోపల విచారంగానే వుంది.

"మీరేం చేస్తుంటారు?" అడిగాడాయన నన్ను.

ఫలానా కాలేజీలో లెక్చరర్‌నని చెప్పాను. ఆయన నవ్వి తన కూతురు ఆ కాలేజీలోనే థర్డ్ బీయస్సీ చదువుతున్నట్టు చెప్పాడు. ఆ క్లాసుకూడా వెళ్తుంటాను నేను. బ్రిలియంట్ స్టూడెంటే.

మర్నాడు ఉదయమే సుగుణ హాస్పిటల్‌లో అడ్మిట్ అయింది. కాలేజీకి సెలవులు కావడంవల్ల ఆమెని కనిపెట్టుకుని వుండడానికి నాకు అవకాశం చిక్కింది. తోడుగా అత్తయ్య వుండటంచేత వంటకి ఇబ్బంది లేదు. హాస్పిటల్ గది ఓ మాదిరిగా వుంది. ఫ్యాన్ లేకపోవడంవల్ల సుగుణ సణుక్కుంది. గదిలో చేరటంతోటే చుట్టుపక్కల వాళ్ళు పలకరింపులయ్యాయి. కుడిపక్క 14వ నెంబరు గదిలో జాండిస్ కేసే. 16వ నెంబరు గదిలో ఎవరున్నారో ఇంకా తెలియలేదు. ఉండుండి ఎవరో స్త్రీ దగ్గుతున్నట్టు మాత్రం వినిపిస్తోంది. ఆ దగ్గుతున్న మనిషి తీవ్రంగా బాధపడుతూ వుండాలి. దగ్గు తెరలుతెరలుగా శరీరాన్ని చీల్చుకు వస్తున్నట్టుంది. సుగుణ ఆరోగ్యాన్ని గూర్చిన విచారంతో పాటు మరేదో విషాదం నన్నావరించసాగింది.

హాస్పిటల్ ఆవరణలోనే మెడికల్‌షాపు కూడా వుంది. డాక్టరు రాసిన మందులు తెచ్చాను. కొన్ని రోజులపాటు లిక్విడ్ ఫుడ్ తప్ప మరేమీ తీసుకోవద్దని చెప్పాడు. డెక్స్ట్రన్ టాబ్లెట్ వేసుకుని పళ్ళరసం తాగింది సుగుణ. కొత్త వాతావరణం కావడంవల్ల రోజంతా నాకేమీ తోచలేదు. రాత్రి కూడా సరిగా నిద్ర పట్టలేదు. అర్ధరాత్రి అవుతుండగా—ఎందుకో హఠాత్తుగా మెలకువ వచ్చింది. పక్క గదిలోంచి ఖంగు ఖంగున గోడల్ని చీల్చుకు వస్తున్న దగ్గు. తెరలు తెరలుగా ఆగి ఆగి ఉధృతంగా వినిపిస్తోంది. దగ్గుతెరల మధ్య బాధగా ఆయాసంగా కొన్ని మాటలు.

"అబ్బా! అమ్మో! ఈ బాధ భరించలేను.... ఉహ్.... భగవంతుడా! నన్ను తీసుకుపో."

నా నిద్ర పూర్తిగా తేలిపోయింది. ఆ మాటలు వింటూ భరించలేకపోయాను. ఒక్క ఉదుటున తలుపుతీసి 16వ నెంబరు గది ముందుకి వచ్చాను. తలుపులు ఓరగా వేసి వున్నాయి. నెట్టుకుని లోనికి అడుగు పెట్టేసరికి భయంకరమైన దృశ్యం కనిపించింది. అస్తవ్యస్తంగా వున్న బెడ్‌మీద ఎడతెరిపి లేకుండా దగ్గుతున్న అస్థిపంజరం. సుమారు ముప్పై అయిదేళ్ళ ఆ అస్థిపంజరం నోటివెంట కళ్ళెతో పాటు రక్తం జీర. చింపిరి తల. మాసి చిరుగులు పడ్డ చీర. మెళ్ళో రంగు వెలిసిన పసుపుతాడు. గదంతా ఏదో చిత్రమైన వెగటు పుట్టించే వాసన. ఆమె కెదురుగా భర్త కాబోలు మౌనంగా నిలబడి తడిగుడ్డతో ముఖం తుడుస్తున్నాడు. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా వుందని అర్థమవుతోంది.

"డాక్టర్ని కేకేద్దామా?" అని అడిగాను.

అతను ఓసారి నావైపు చూసి మళ్ళీ తన పనిలో నిమగ్నమయ్యాడు.

"నేను వెళ్ళి పిలుచుకురానా?" మళ్ళీ రెట్టించాను.

అతనేమీ సమాధానం ఇవ్వలేదు. ఆమె మెల్లిగా తలతిప్పి నా వంక కృతజ్ఞతగా చూసింది. గుంటలుపడ్డ ఆ కళ్ళలో ఎక్కడో ప్రాణం కదలాడుతున్నట్టు అనిపిస్తోంది. అతను అందివ్వగా ఏవో రెండు మాత్రలు మింగి అలసటగా కళ్ళు మూసుకుంది. అతను నల్లిగా బక్కపలచగా వున్నాడు. నలభై అయిదేళ్ళుండొచ్చు. ముఖం మొరటుగా వికారంగా వుంది. ముక్కు ముందుకి పొడుచుకు వచ్చింది. చూపులు తీవ్రంగా వున్నాయి. నేనొక్కనిముషం అలాగే నిలబడి వచ్చేశాను. మిగిలిన రాత్రంతా కలతనిద్రతోనే గడిచిపోయింది. దానికి తోడు దోమల బాధ విపరీతంగా వుంది.

ఉదయం తొమ్మిదింటికి డాక్టర్ రౌండ్సుకి వచ్చాడు. జాండిస్ బాగా తగ్గుముఖం పట్టేదాకా రోజూ సెలయిన్ ఎక్కించాలని చెప్పాడు. మరోసారి ఏమీ భయపడవద్దని చెప్పి పక్క గదికి నడిచాడు. అక్కడి మాటలు స్పష్టంగా వినబడుతున్నాయి. ఆమె రాత్రంతా నిద్ర లేదనీ, విపరీతంగా దగ్గు వస్తోందనీ చెబుతోంది. డాక్టర్ మరో రకం టాబ్లెట్స్ రాసిస్తున్నట్టు చెప్పి పక్క గదికి వెళ్ళిపోయాడు. కాసేపటికి కాంపౌండర్ వచ్చాడు. ఆయన పేరు హనుమంతరావు. ఎర్రగా పొట్టిగా చురుగ్గా వున్నాడు. సెలయిన్ స్టాండ్ అమరుస్తుండగా సుగుణ అడిగింది-గదుల్లో ఫ్యాన్లు లేవేమని. హనుమంతరావు నవ్వుతూ సమాధానం చెప్పాడు.

"ఫ్యాన్లుంటే ఎక్కువ కరెంటు కాలుతుందని డాక్టర్‌గారికి భయమండీ. కావాలంటే మీరు టేబుల్ ఫ్యాన్ తెచ్చుకోవచ్చు. ఎక్స్‌ట్రా బిల్లు వెయ్యరని మాత్రం నేను గ్యారంటీ ఇవ్వలేను."

"ఇది మరీ బావుంది. గదుల్లో కరెంట్ బల్బులు కూడా తీసేస్తే ఇంకా ఖర్చు కలిసొస్తుందిగా" అంది సుగుణ. హనుమంతరావు మళ్ళీ నవ్వాడు. సుగుణకి ఇన్సులిన్ ఎక్కించి సెలయిన్ పెట్టి పక్క గదులకి వెళ్ళాడు. నేను మాత్రం డాక్టర్ గురించి తొందరపడి చెడుగా ఊహించలేకపోయాను.

రెండురోజులు గడిచేసరికి హాస్పిటలంటే నాకు కొత్తదనం పోయింది. హాస్పిటల్ చాలా పెద్దది. చక్కని ప్లాను ప్రకారం కట్టించబడింది...డాక్టర్ కన్సల్టింగ్ రూంకి అటూ ఇటూ రెండు వింగులుగా రోగులకి గదులున్నాయి. పై అంతస్తులో అన్నీ ఎయిర్ కండిషన్డ్ గదులే. సాధారణంగా హాస్పిటల్‌కి దీర్ఘ రోగులు తప్ప ఆపరేషన్ కేసులురావు. హాస్పిటల్‌కి ఎదురుగా దాదాపు మూడెకరాల భూమి ప్లాట్లుగా రాళ్ళు పాతబడి వుంది. ఆ తర్వాత కనుచూపు మేరంతా పచ్చటి పొలాలు. అప్పుడప్పుడు దూరంగా గ్రాండ్ ట్రంక్ రోడ్డు మీద వెళ్ళే వాహనాల ధ్వని తప్పించి వాతావరణం ప్రశాంతంగా వుంటుంది. నాకు ధ్వని కాలుష్యంలేని ప్రదేశం బాగా నచ్చుతుంది. సుగుణని మాటిమాటికి బెడ్ దిగొద్దని డాక్టర్ చెప్పడంవల్ల బయటి చక్కటి వాతావరణం చూస్తూ ఆనందించే అవకాశం అంతగా లేదు. టేబుల్ ఫ్యాను తెచ్చుకున్నా స్వైరవిహారం చేసే ఏనుగులంతేసి దోమలతో సతమతమవుతోంది. గదుల్లో ఫ్యాను పెట్టించనందువల్ల సుగుణకి డాక్టరంటే గుర్రుగా వుంది. (sic: గురిపోయింది)

ఆ రోజు మధ్యాహ్నం భోజనం ముగిశాక రూం బయట వరండాలో కుర్చీలో కూర్చుని నాతో తెచ్చుకున్న ఓ పుస్తకం చదువుతున్నాను. రెండు రోజుల్లో దాని మీద రివ్యూ రాసి పత్రిక్కి పంపాలి. జార్జి విల్సన్ రాసిన "వాట్ ఈజ్ వయొలెన్స్?" అనే పుస్తకం అది. సామాజిక వ్యవస్థలోని హింసా స్వభావాన్ని, అది కొనసాగే విధానాల్ని హేతుబద్ధంగా విశ్లేషిస్తున్నాడు. నేనా పుస్తకంలో లీనమయ్యేలోగా 16వ నెంబరు గదిలోంచి ఆ రోగిష్టి స్త్రీ భర్త వచ్చాడు. పలకరింపుగా నవ్వాను. కాసేపు నా వంకా పుస్తకం వంకా చూసి "ఏంటి చదువుతున్నారు?" అని అడిగాడు. ఏదో ఇంగ్లీషు పుస్తకం అని చెప్పాను.

"అందులో ఏం వుంది?" మళ్ళీ అడిగాడు.

ఏం చెప్పను? హింసా స్వభావాన్ని గూర్చి చెప్పాలి. అతనికి అకారణంగా మొగుడు పెళ్ళాన్ని తన్నడం హింస అని చెప్పొచ్చు. మొగుడి బాధలు తట్టుకోలేక బావిలో దూకడం ఆత్మహింస అని చెప్పొచ్చు. ఏభయి రూపాయల కన్సల్టింగ్ ఫీజు లేకపోతే కటిక పేదవాడి వంకయినా కన్నెత్తి చూడని డాక్టరు చేసే వైద్యం హింస అని చెప్పొచ్చు. బక్కచిక్కిన రిక్షావాడి రక్తం పిండే నూటికి పది రూపాయల మార్వాడీ వడ్డీ హింసఅని చెప్పొచ్చు. నిరంతరం నెత్తురోడ్చే రైతు అప్పుల్లో పుట్టి అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే చావవలసి రావడం హింస అని చెప్పొచ్చు. మరేదైనా ఎందుకైనా హింస అని చెప్పొచ్చు.

అయితే నా మాటలు అతనికి ఎంతవరకు అందుతాయోనని సందేహించాను. అయినా రెండు మూడు ముక్కల్లో నా భావాల్ని జార్జి విల్సన్ భావాల్ని విడమర్చి చెప్పాను. అతను ఒక్క నిమిషం మౌనంగా వుండి "నేనో సంగతి చెప్తాను. వింటారా?" అన్నాడు.

"తప్పకుండా" అన్నాను. హాస్పిటల్ ప్రశాంతంగా వుంది. అతని భార్య లోపల నిద్రపోతున్నట్టుంది. అతను తన కథ ప్రారంభించాడు.

అతని పేరు వెంకటేశ్వర్లు. వాళ్ళది మాచర్ల దగ్గర చిన్న పల్లెటూరు. తాతల కాలంలో వాళ్ళకి నాలుగెకరాల పొలం వుండేది. తండ్రి తరానికి అది రెండెకరాలయింది. వెంకటేశ్వర్లు చిన్నతనంనాటికే కుటుంబం అప్పుల్లో వుంది. అనావృష్టివల్ల పంటలు దెబ్బతినడం, పంట పండినా అది అప్పులు తీర్చడానికే సరిపోకపోవడం. పొలం కోసం ఇంట్లో జరుగుబాటు కోసం మళ్ళీ మళ్ళీ అప్పు చెయ్యడం ఆనవాయితీగా వుండేది. అప్పులవాళ్ళు ఇంటిమీద మూగినప్పుడు తండ్రి ముఖం చాటు చేస్తుండేవాడు. పిల్లల్ని కనడమే తప్ప వాళ్ళకి చదువు సంధ్యలు చెప్పించే స్తోమత లేకుండా పోయింది. పసి పిల్లల్ని తనతో పాటు పొలం పనికి తీసుకువెళ్తుండేవాడు. తండ్రి మరణించేనాటికి ఎకరం పొలం మిగిలింది. కుటుంబ బాధ్యత అంతా వెంకటేశ్వర్లు నెత్తిమీద పడింది. అప్పటి కతనికి పదిహేనేళ్ళు. తల్లి రోగిష్టిది. నలుగురు చెల్లెళ్ళు. చిన్నవాళ్ళు. కుటుంబంలో తల్లితో సహా అందరూ పొలంపనికీ, కూలి పనులకీ వెళితే తప్ప ఏరోజుకారోజు జరిగేదికాదు. "రేపెలా బతకాలి?" అనేది ప్రతిరోజూ ఎదురయ్యే ప్రశ్న.

ఇలా వుండగా ఒకనాడు రోడ్డు పనికి వెళ్ళిన రెండో చెల్లెల్ని ఎవడో బలవంతంగా చెరిచాడు. ఆ అవమానం భరించలేక ఆమె బావిలో దూకి చనిపోయింది. ఆ దిగుల్తో వారం గడవకముందే తల్లి మరణించింది. దెబ్బమీద దెబ్బ తగిలినా కన్నీరా ఏడవడానికి కూడా తీరిక లేని బతుకు. తక్కిన ముగ్గురు చెల్లెళ్ళని కడతేర్చవలసిన బాధ్యత మిగిలేవుంది. ముక్కీ మూలిగీ ఇద్దరి పెళ్ళిళ్ళు ముగించేసరికి చేతిలోని ఎకరం పొలం రెక్కలొచ్చి ఎగిరిపోయింది. రోజువారీ రెక్కలకష్టమే సంపాదన. చివరి చెల్లెలి పెళ్ళికోసం ఊళ్ళోని డబ్బున్న పెద్దమనిషి దగ్గర నోటు రాసి మూడువేలు అప్పుతెచ్చాడు వెంకటేశ్వర్లు. ఎలాగో చెల్లెళ్ళ బాధ్యత వదుల్చుకోగలిగినా పెరుగుతున్న అప్పు

తీర్చవలసిన అవసరం అలానే వుండిపోయింది. మళ్ళీ విశ్రాంతి లేని బతుకు పోరాటం. ఎలాగైనా అప్పు తీర్చాలి. ఇల్లు నిలుపుకోవాలి. వెంకటేశ్వర్లు భార్యతోపాటు రాత్రింబవళ్ళు గొడ్డుచాకిరీ చేశాడు.

ఎర్రని ఎండల్లో గడ్డ విరిచాడు. కోత పనుల కెళ్ళాడు. కొన్నాళ్ళు టాపీ పని కూడా చేశాడు. కడుపు కట్టుకుని రెండేళ్ళకి కొంత డబ్బు కూడబెట్టగలిగాడు. కానీ అప్పు ఇచ్చిన పెద్దమనిషి నిలువునా ముంచుతాడని కల్లో కూడా ఊహించలేక పోయాడు. బాకీ తీర్చబోతే దొంగ నోటులో అసలుకే పదివేలు వున్నట్టు తేలింది. వెంకటేశ్వర్లు నెత్తీనోరూ బాదుకున్నా ప్రయోజనం లేకపోయింది. కొంప గుండమైంది. భార్య మంచమెక్కింది. వెంకటేశ్వర్లుకి ఏం చెయ్యాలో తోచలేదు. వెర్రికోపంతో ఒక రోజు రాత్రి గొడ్డలితీసుకుని అతన్ని నరికేద్దామని ప్రయత్నించాడు. అతను గాయపడి ప్రాణాల్తో తప్పించుకున్నాడు. వెంకటేశ్వర్లు హత్యకేసులో ఇరుక్కుని రెండేళ్ళు జైల్లో గడిపాడు. ఆ రెండేళ్ళు అతని భార్య ఎంత నికృష్టపు బతుకు బతికిందో ఊహించడమే భయంకరం. వెంకటేశ్వర్లు జైలునుంచి వచ్చేసరికి భార్య ఆరోగ్యం బాగా క్షీణించింది. అప్పుకింద ఇల్లు వేలం అయింది. ఉన్న వూళ్ళో పరువు పోయింది. వెంకటేశ్వర్లు భార్యతో పట్నం వచ్చాడు. కొన్నాళ్ళు రిక్షా లాగాడు. ఇంకొన్నాళ్ళు జూట్ మిల్లులో పనిచేశాడు. ప్రస్తుతం మార్కెట్ వద్ద హమాలీ పనిచేస్తున్నాడు. ఏ రోజు బతుకుతెరువు ఆ రోజు చూసుకోవలసిన పరిస్థితి. భార్య రోగానికి సరైన వైద్యం చేయించలేకపోయాడు. చివరికి జబ్బుబాగా ముదిరింతర్వాత హాస్పిటల్‌కి తీసుకురాక తప్పలేదు. తగ్గుతుందని నమ్మకం లేదు. తగ్గించడానికి డబ్బూలేదు.

చాలా సాధారణంగా తన కథంతా చెప్పుకుపోయాడు వెంకటేశ్వర్లు. చెబుతున్నంతసేపూ చిరునవ్వు తప్ప మరే భావమూ అతని ముఖంలో కనిపించలేదు. కానీ అతని మాటల వెనక ఎంతో బాధ, కసి గూడు కట్టుకున్నట్టు తెలుస్తోంది. ఇంతలో లోపలనుంచి అతని భార్య దగ్గు వినిపించింది. వెంకటేశ్వర్లు లేచి లోపలికి వెళ్ళాడు. నా మనస్సు పుస్తకం మీద లగ్నం కాలేదు. హింసా స్వరూపం ఎలాంటిదో అతని కథ చెబుతోంది. మనిషి పుట్టింది మొదలు చచ్చేదాకా క్షణ క్షణం శ్రమిస్తున్నా ఎప్పటికప్పుడు తన ఉనికికి సంబంధించిన ప్రశ్న నెదుర్కొనవలసి రావడం సమాజంలోని హింసా స్వభావమే. ఈ అంశాన్ని జార్జి విల్సన్ ఎక్కడా ప్రస్తావించినట్టు లేదు.

సాయంకాలం డాక్టరు గారమ్మాయి నన్ను చూడ్డానికి వచ్చింది. ఇరవై ఏళ్ళుంటాయి. కొట్టొచ్చే అందం కాకపోయినా తీరైన పోషణ వల్ల ముఖంలో కళాకాంతులున్నాయి. సుగుణని పరామర్శించిన తర్వాత ఆ రాత్రి తమ ఇంటికి భోజనానికి రమ్మని నన్ను ఆహ్వానించింది. నేను తటపటాయించాను. డాక్టరు గారమ్మాయి స్వయంగా మా వద్దకి వచ్చి పందుకు సుగుణ ముఖంలో రవంత స్వాతిశయంతో కూడిన సంతోషం తొణికిసలాడుతోంది. "అంత అభిమానంతో పిలుస్తుంటే బెట్టు చేస్తారేమిటండీ" అని మందలించింది.

హాస్పిటల్ కాంపౌండ్‌లోనే వుంది డాక్టర్ మేడ. మేడ ముందు లాన్స్‌లో రకరకాల పూల మొక్కలు గాలికి తలలూపుతున్నాయి. ఏదో క్రీపర్ మేడమీదకు అల్లుకొని సువాసనలు వెదజల్లుతోంది. డాక్టరే నన్ను రిసీవ్ చేసుకున్నాడు. మేడంతా తిప్పి చూపించాడు. అను పోర్షన్లుగా వుంది. ప్రతి గదికీ మొజాయిక్ ఫ్లోరింగ్. ముందు హాల్లో ఖరీదైన సోఫా సెట్టు, టీ. వీ. ఫ్రిజ్ వగైరా సరంజామాకి లెక్కలేదు. మొత్తంమీద మేడ అందంగా వుంది. అధునాతనంగా వుంది. ఖరీదుగా వుంది. నా వుద్యోగం జీతమంతా కలిపినా ఆ మేడలో సగం కట్టించడానికి చాలదు. భోజనం ఏర్పాట్లు అంత ఘనంగా చేస్తారనుకోలేదు నేను. విశాలమైన డైనింగ్ టేబుల్ మీద రకరకాల పిండివంటలు-నాకు పేర్లు కూడా తెలీనివి కొన్ని - తీర్చి వున్నాయి. తినకపోయినా చూస్తుంటేనే చాలు అన్నంత ఆకర్షణీయంగా వున్నాయి. ఏ పదార్థంతో మొదలుపెట్టాలో నాకర్థం కాలేదు. చిత్రకారుడు రంగుల్లో కుంచె ముంచినట్టుగా కొన్ని పదార్థాల్ని కేవలం వేలితో రుచి చూసి వదిలివేశాను. ఎంతో స్టేటస్ కాన్షస్‌నెస్‌తో ఏర్పాటు చేసిన విందు అది. భోజనాలు ముగిసిం తర్వాత డాక్టర్ కాసేపు నాతో పిచ్చాపాటీ మాట్లాడాడు. మాటల సందర్భంలో ఒక ఫొటో చూపించి "ఎలా వున్నాడు కుర్రాడు?" అని అడిగాడు. ఫొటో లోని వ్యక్తి అందంగా, హుందాగా వున్నాడు.

"ఆ సీ. అందమూ అన్నీ వున్నాయి. ఇంజనీర్. బట్ షి ఈజ్ టోటల్లీ డిసింటరెస్టెడ్. ఫారిన్ వెళ్ళాల్సిందే నట. ఏ డాక్టరుకో ముడేసి అమెరికా పంపిస్తే ఓన్లీ డాటర్ గదా, మాకెలా వుంటుంది? ఐ డోంట్ నో హౌ టు టాకిల్ దిస్ ప్రాబ్లెమ్. మీరే చెప్పండి. ట్రై టు కన్విన్స్ హర్" అన్నాడు డాక్టర్.

"ఇక్కడేముంది? డర్టీ ఇండియా. నేనెలాగైనా ఫారిన్ వెళ్ళాల్సిందే. మీరైనా చెప్పండి మాస్టారూ!" అంది డాక్టరు గారమ్మాయి.

నాకే మనడానికి తోచక నవ్వి ఊరుకున్నాను. కాసేపటికి సెలవు తీసుకుని వచ్చేశాను. 16వ నెంబరుగదిముందు వరండాలో వెంకటేశ్వర్లు మౌనంగా కూర్చుని వున్నాడు.

"భోజనమైందా?" అని ప్రశ్నించాను.

వెంకటేశ్వర్లు సమాధానంగా నవ్వాడు. నల్లటి మొహంలో అదే తెల్లటి చిరునవ్వు. రోజూ అతనే భార్యకి వంట చేసి పెడుతున్నాడు. నేను గదిలో అడుగుపెట్టేసరికి డాక్టరు కుటుంబ విషయాలూ ఇంటి సంగతులూ అడగడానికి సుగుణ రెడీగా బెడ్ మీద కూర్చుని వుంది. ఏదోచెప్పి నిద్ర కుపక్రమించేటప్పటికి సుగుణ చెప్పింది- ఆ పూట పక్కగదిలో వెంకటేశ్వర్లు భార్యకి వండిపెట్టి తను పస్తున్నాడని.

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఎందుకేమిటి? ఏదో రకంగా కొంచెం డబ్బు మిగిల్చి బిల్లు చెల్లించడానికి" అంది సుగుణ.

"నీ కెలా తెలిసింది?"

"ఇలాంటి విషయాలు మాకు తొందరగా తెలుస్తాయిలెండి."

నాకు కడుపులో దేవినట్టు వోమిటింగ్ సెన్సేషన్ మొదలయింది. డాక్టరింట్లో తిన్న లడ్లు, తాగిన పాయసాలు, తినకుండా మిగిల్చిన ఎన్నో భోజన పదార్థాలు ఒక్కసారి కళ్ళముందు కనబడ్డాయి. డాక్టరుగారమ్మాయి ఎంత నాజూగ్గా వాటిని రుచిచూసి వదిలేసింది? సంప్చ్యుయస్ ఫీస్ట్....ఆకలితో పస్తు. ఖరీదైన అల్లుడి సమస్య....కాలే కడుపు సమస్య....ఉనికే ఒక సమస్య. విచ్చిన కందని అంతరాలు.

* * *

డాక్టర్ చాలా జాగ్రత్తగా సుగుణకి ట్రీట్‌మెంట్ ఇస్తున్నాడు. ఆయన సంభాషణ కూడా సరదాగా వుంటుంది. కానీ మావద్ద ఎంతో ప్రసన్నంగా వుండే ముఖం పక్క గదికి వెళ్ళగానే కొంచెం చిరాగ్గా మారుతుంది. వెంకటేశ్వర్లు భార్య ఏకరువుపెట్టే బాధల్ని సీరియస్‌గా తీసుకుని ట్రీట్ చేద్దామనే దృష్టి అంతగావున్నట్టు కనిపించదు. రోజురోజుకిఆమె జబ్బు ముదిరిపోతున్నట్టు తెలుస్తోంది. ఆయాసం, ఛాతీలో నొప్పి, ఎడతెగని దగ్గు, దగ్గుతో పాటు రక్తం పడటం మామూలయింది. ఆమె బతుకు రోజుల్లో వున్నట్టు చెప్పాడు డాక్టర్. అయినా ప్రతిక్షణం ఆమె మృత్యువుతో సాగించే పోరాటం కళ్ళబడుతూనే ఉంది. మనిషి మృత్యువు చేతులో ఓడిపోతూ నరక యాతనతో మరణభయంతో రోజులు గడిపే స్థితి కంటే దారుణం మరొకటి లేదు.

ఉదయమే కాంపౌండర్ వచ్చి సుగుణకి సెలైన్ పెట్టి ఎటో వెళ్ళిపోయాడు. బాటిల్ పూర్తి కావస్తున్నా అయిపు లేదు. గాభరాగా హాస్పిటల్ అంతా గాలించి హనుమంతరావును పట్టుకున్నాను. ముప్పై అయిదో నంబరు గదిలో రోగికి ఇంజక్షన్ చేస్తున్నాడు. వెంటనే హడావుడిగా వచ్చి నీడిల్ తప్పించి బాటిల్ తీసేశాడు. సుగుణ కాంపౌండర్ని కోప్పడింది.

"ఇంత నిర్లక్ష్యం అయితే పేషెంట్స్ ఎలా బతుకుతారు? డాక్టర్‌గారికి చెబుతా మండు ఈ సంగతి" అంది.

హనుమంతరావు చిన్నబోయాడు.

"ఏం చెయ్యమంటారమ్మా? ఈ వింగు మొత్తం నేనే కవర్ చెయ్యాలి. పేషెంట్స్‌కి ఇంజక్షన్స్ దగ్గర్నించి అన్నీ నేనే చూసుకోవాలి. ఉదయంనుంచి రాత్రిపదింటి దాకా తీరికే వుండదు. డాక్టరుగారు ఇంకో కాంపౌండర్ని వెయ్యరు-ఖర్చు ఎక్కువవుతుందని. ఇంతా చేస్తే నెలకి మూడువందలిస్తే మహాభాగ్యం" అని ఏకరువుపెట్టాడు.

"మూడొందల్తో నీ కుటుంబం అంతా ఎలా జరుగుతుంది?" నేనడిగాను.

"పొద్దున్నే ఒకసారి సైకిల్ వేసుకుని ఈ చుట్టుపక్కల లేబర్ లొకాలిటీ తిరుగుతాను. హాస్పిటల్‌కి వచ్చి ఫీజు చెల్లించుకోలేని వాళ్ళుంటారు గదండీ. వాళ్ళకి నాకు తెలిసిన వైద్యం చేసి నాలుగు రాళ్ళు సంపాదిస్తాను. ఇక పేషెంట్స్ వెళ్ళేప్పుడు పదో పరకో చేతిలో పెడతారు. ఏదో ఇట్లా గడిచిపోతోంది" అని మరేదో చెబుదామా వద్దా అన్నట్టు సందేహించి మళ్ళీ ప్రారంభించాడు హనుమంతరావు.

"డాక్టర్‌గారు ఈ హాస్పిటల్ కట్టించక ముందు నుంచీ నాకు తెలుసు. ఒక్కో పేషెంట్ దగ్గర ఎంత వసూలు చేస్తారో లెక్కేలేదు. మీకు తెలుసుగదా, కన్సల్టింగ్ ఫీజ్ యాభై రూపాయలు. డబ్బున్నవాళ్ళకి ఎక్కువ టాక్సవుతుంది. బిల్లులో పైసా తగ్గించేదిలేదు. పదేళ్ళనాడు డాక్టర్‌గారిది చిన్న క్లినిక్. ఈ రోజున బ్రహ్మాండమైన హాస్పిటల్ కాంప్లెక్స్. తరాల తరబడి తిన్నా తరగని ఆస్తి. డాక్టర్‌గారమ్మాయికి పదిలక్షలు కట్నం ఇస్తారట. ఈ బిల్డింగ్ ఎదుట కనబడే ప్లాట్లన్నీ ఆయనవే. ఇక పొగాకు కంపెనీల్లో, జిన్నింగ్ మిల్స్‌లో షేర్లు ఎన్నున్నాయో ఎవరికి తెలుసు! చూస్తుండగానే ఆయనలా పైకెళ్ళిపోయారు. నే నిలా వుండిపోయాను." అని నిట్టూర్చాడు.

నా కంత విలువైన ఆతిథ్యం ఇచ్చిన డాక్టర్ని అసహ్యించుకోవాలో, హనుమంతరావు పరిస్థితికి సానుభూతి చూపాలో నాకు వెంటనే తోచలేదు. కాంపౌండర్ వెళ్ళిపోయిన తర్వాత అతని పరిస్థితికి జాలి పడింది సుగుణ. ప్రతి మనిషికీ ఏవో సమస్యలుండటం సహజమే. అయినా ఆ సమస్యల సామాజిక మూలమేమిటో గ్రహించలేకపోతే ఆ మనిషి బతుకు మనకి అర్థంకానట్టే లెక్క. ఆ దృష్టితో చూస్తే సుగుణకి డాక్టర్‌గానీ కాంపౌండర్‌గానీ వెంకటేశ్వర్లుగానీ అర్థంకాలేదనే చెప్పాలి.

సాయంకాలం కూరగాయల కోసం మార్కెట్‌కి వెళ్ళాను. తిరిగి వస్తుండగా మార్కెట్ ముందు వెంకటేశ్వర్లు తారసపడ్డాడు. వీపుమీద ఏదో కూరగాయల బస్తా లోపలికి మోస్తున్నాడు. చిల్లులు పడ్డ బనీను మురికి ఓడుతున్న పంచెతో వున్నాడు. గడ్డం బాగా పెరిగిపోయింది. చెమటతో కలిసి ఒళ్ళంతా దుమ్ము పేరుకుపోయి వుంది. నన్ను చూడగానే అతనిముఖంలో

తరువాయి 6 పేజీలో

WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

ఎప్పటిలాగే చిరునవ్వు కనిపించింది.

"అదేమిటి? ఆవిడ్ని అక్కడ ఒంటరిగా వదిలేసి ఇట్లా వచ్చావు?" అని అడిగాడు.

"ఆవిడకోసమే" అన్నాడు క్లుప్తంగా.

"పస్తు ఉంటున్నావటగా?"

"తప్పనప్పుడు."

నే నెందుకో గిల్టీగా ఫీలయ్యాను! డాక్టరింటిలో విందు గుర్తువచ్చినందువల్లనేమో ఇంకేమీ మాట్లాడలేక వచ్చేశాను.

నన్ను మార్కెట్‌లో చూసినప్పటి నుంచి వెంకటేశ్వర్లే అప్పుడప్పుడూ కూరగాయలు తెచ్చిపెడుతూ వున్నాడు. అతను చేస్తున్నది ఎంతో చిన్న సహాయమే అయినా దాని వెనక అతని మనస్తత్వం నన్నెంతో ఆకర్షించింది. భార్య ఆరోగ్యం గురించి ఎంతగా ఆందోళన పడుతున్నాడో నాకయితే తెలీదుగానీ పైకి మాత్రం నిబ్బరంగానే కనిపిస్తున్నాడు. పొద్దున్నే భార్యచేత ముఖం కడిగించి స్నానం చేయించడం. మందులు మింగించడం. వంటచేసి పెట్టడం. ఆమె నోటి వెంట కళ్ళెతో పాటు రక్తం పడ్డప్పుడు. ఏమాత్రం అసహ్యం లేకుండా శుభ్రం చెయ్యడం మొదలయిన పనులన్నీ నిర్లిప్తంగా దీక్షగా చేసుకుపోతున్నాడు. పగలంతా అతని భార్య అశాంతిగా పక్కమీద పొర్లుతూ దగ్గుతూ వెంకటేశ్వర్లు కోసం ఎదురుచూస్తూ వుంటుంది. ఆమె గాజుకళ్ళు. ఎముకల కంటుకుపోయిన శరీరం నన్ను భయపెడతాయి. అప్పుడప్పుడు సుగుణ ఆ గదిలోకి వెళ్ళి ఆమెని పలకరించి వస్తుంది.

* * *

"రెండు మూడు రోజుల్లో మీరు డిశ్చార్జ్ కావచ్చు. ఇన్‌ఫెక్షస్ జాండిస్ కాబట్టి తొందరగానే తగ్గిపోయింది" అన్నాడు డాక్టర్.

ఎల్.ఎఫ్.టి. రిపోర్టు ఒకటి పాయింట్ ఐదు చూపిస్తోంది. మా గుండెలు తేలిక పడ్డాయి. పదిహేను రోజులపాటు ఇంటికి దూరంగా వుండటం సుగుణకు చాలా కష్టంగా వుంది. ఇన్నిరోజులూ ముళ్ళమీద కూర్చున్నట్టే గడిపింది. సుగుణ డిశ్చార్జ్ కాబోతుందని తెలిసి వెంకటేశ్వర్లు సంతోషించాడు. మరుక్షణంలో అతని ముఖంలో ఏదో దిగులు తారట్లాడింది. అది తన భార్యను గూర్చిన ఆలోచనలు.

ఆ రాత్రి ప్రశాంతంగా నిద్ర పట్టింది. కానీ మూడు గంటలవుతుండగా హఠాత్తుగా ఎవరో తట్టినట్టు మెలుకువ వచ్చింది. పక్కగదిలోంచి వెంకటేశ్వర్లు భార్య విపరీతంగా దగ్గుతూ ఊపిరాడక ఆయాస పడుతున్నట్టు వినిపిస్తోంది. ఎందుకో కీడు శంకించాను. వెంటనే లేచి పక్కగదిలోకి వెళ్ళాను. పక్కమీద తెరలు తెరలుగా దగ్గుతూ ఊపిరాడక మెలికలు తిరిగి పోతోందామె. దీనంగా బాధాకరంగా భయంకరంగా పేగులన్నీ చీల్చుకు వస్తున్న దగ్గు అది. నోటి వెంట చుక్కలు చుక్కలుగా రక్తం కారుతోంది. వెంకటేశ్వర్లు భార్యను పట్టుకుని వణికిపోతున్నాడు. నేను కనిపించగానే వెంకటేశ్వర్లు ఆవిడ్ని వదిలేసి నా వంక తిరిగాడు.

"మీరు కాస్త చూస్తుండండి. నే వెళ్ళి డాక్టరుగార్ని పిలుచుకొస్తాను" అంటూ నా సమాధానం కోసం ఆగకుండా బయటికి పరిగెత్తాడు. నే నామెని పట్టుకుని జాగ్రత్తగా పడుకోబెట్టాను. చేతి కందిన గుడ్డతో పెదాల వెంట కారుతున్న రక్తం తుడిచాను.

"నేనింక బతకను.... పాపిష్టిదాన్ని.... నా మూలంగా ఆయనకన్నీ కష్టాలే." అందామె దగ్గు తెరల మధ్య ఆయాస పడుతూ.

అవే నేనామె నోటివెంట విన్నమాటలు. కాసేపటిలోనే వెంకటేశ్వర్లు విచారంగా తిరిగి వచ్చాడు. నేను ప్రశ్నార్థకంగా చూశాను.

"ఆయన రాడంట. రోజూవున్న కొలువు కోసం నిద్ర దండగెందుకన్నాడు. ఏందో మూడు మాత్రలిచ్చి మొహంమీదే తలుపే సేశాడు" అని చెప్పాడు నిరాశగా.

ఆ సమయంలో డాక్టరంటే నాకెంతో అసహ్యం వేసింది. ఫారిన్ నుంచి పెళ్ళికొడుకు వచ్చాడంటే అర్ధరాత్రి అయినా పరిగెత్తుకు వచ్చేవాడని నాకు తెలుసు. ఆ మాత్రలకి ఆమె బాధ తగ్గలేదు. మెల్లిగా మగతలోకి జారుకుంది. ఎండిపోయిన రొమ్ములు ఎగశ్వాస దిగశ్వాసల్లో ఎగిరి పడుతున్నాయి. మృత్యువు నీడ ఆమె ముఖాన్ని ఆవరించింది. మరో అరగంటలోనే ఆమె మరణించింది. భర్త చెయ్యి ఆమె చేతిలోనే వుంది. వెంకటేశ్వర్లు కళ్ళ వెంట నీటిచుక్కలేదు. కానీ లోలోపల అతను కుమిలి కుమిలి ఏడుస్తున్నట్లు నిప్పుముద్దలా జేవురించిన అతని ముఖమే చెబుతోంది.

ఆ తర్వాత జరిగిన తతంగం వివరించడానికి నాకు మాటలు చాలవు. బిల్లుచెల్లించి శవాన్ని తీసుకెళ్ళమని డాక్టర్ ఎంతో మర్యాదగా చెప్పాడు. బిల్లు మొత్తం చెల్లించడానికిగానీ. భార్య శవాన్ని తన వూరుతీసుకెళ్ళి దహనకాండ చెయ్యడానికి గానీ వెంకటేశ్వర్లు దగ్గర తగినంత డబ్బులేదు. నా వద్ద కొంత సహాయం తీసుకున్నాడు. పగలంతా ఎక్కడెక్కడో తిరిగి సాయంకాలానికి మరికొంత డబ్బుతో తిరిగొచ్చాడు. అది డాక్టర్ బిల్లుకి బొటాబొటీగా సరిపోయింది. అప్పటికప్పుడే మేం వారిస్తున్నా వినకుండా నోరు తెరుచుకు భయంకరంగా వున్న భార్య శవానికి గుడ్డకప్పి భుజాన వేసుకు వెళ్ళిపోయాడు. ఎర్రబడ్డ కంటి చూపుల్తో మోహాన అదే చెదరని నవ్వుతో నాదగ్గర సెలవు తీసుకున్నాడు. ఆ చూపుల్ని ఆ నవ్వుని నే నెప్పటికీ మర్చిపోలేను. మరుసటిరోజున హాస్పిటల్‌కి దూరంగా పొలాల పక్క గోతిలో ఎవరిదో శవం వుందని, దాన్ని కుక్కలు పీక్కు తింటున్నాయని తెలిసింది నాకు!

ఇక వెంకటేశ్వర్లు ఆత్మహత్యే చేసుకున్నాడో ఇంకా వెన్ను విరిగేలా బరువులు మోస్తున్నాడో లేక ఏ గునపావో చేతబూని విశృంఖలంగా బిగుసుకుపోయిన సామాజిక చట్రాన్ని బద్దలు కొడుతున్నాడో నాకిప్పటికీ తెలీదు.

నాకు హాస్పిటల్ అంటే, అందులో మృత్యువు వాసన వేసే రోగులంటే, రోగుల వ్యాధులంటే అసహ్యం తొలగిపోయింది. మనిషిని పీడించే మరేదో సామాజిక వ్యాధిపట్ల ద్వేషం ప్రబలింది. హాస్పిటల్ నుంచి మేం వెళ్ళిపోతున్నప్పుడు ఎక్కడో దూరం నుంచి గాలి తెరల్లో కలిసి ఏదో వెగటు పుట్టించే వాసన ముక్కుకి సోకింది. అది వెంకటేశ్వర్లు భార్య శవం కుళ్ళిన వాసనైనా కావచ్చు. లేదా వ్యవస్థలోని కుళ్ళు తాలూకు దుర్గంధమైనా కావచ్చు.

• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.

INDIAN GROCERIES

ISELIN HOURS

MON.-FRI. . 3:30-8

SATURDAY . . 11-5

SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of Quality Products

NEWARK

799 SANFORD AVE.

NEWARK, N.J. 07106

(201) 374-7878

NEW YORK

139 DIVISION ST.

OFF CANAL STREET

NEW YORK, N.Y. 10002

(212) 349-6378

ISELIN

1355 OKATREE RD.

ISELIN, N.J. 08830

(201) 283-2142

038450285

YOUTH FORUM

Collected by : K.V.R

# TELUGU JYOTHI'S 20 QUESTIONS

1. Exeellent wine is made from the flowers of a common weed plant. What is this weed plant, which grows everywhere ?
2. Even a General of an Army has to salute to a soldier, if he wears this medal. What is this medal?
3. Many of us know about "Bermuda Triangle". What is the name of the capital of Bermuda ?
4. Scissors was invented by .......... ?
5. Madhav entered a coffee shop and ordered for a coffee. The waiter brought a cup of coffee. Madhav added sugar and while stirring, he noticed that there was a fly. He called the waiter and asked him to get another cup of coffee, pointing out to the fly in the coffee. The waiter brought another, and after a sip, Madhav shouted at the waiter "This is the same coffee I had before". How did Madhav recognise that it was the same coffee ?
6. If nine thousand nine hundred and nine rupees is written as "Rs 9909", how do you write twelve thousand, twelve hundred and twelve rupees ?
7. What bird can outrun a horse, roar like a lion, yet can not fly ?
8. What landmark in USA moves BACKWARD constantly ?
9. Journalists and historians call a particular month of the year as "month of infamy of USA". What is this month ?
10. Do all birds build their own nests or/and use others' nests for hatching their eggs ?
11. Do fish sleep ?
12. Cave explorers carry this vegetable in their hands or even rub the juice of this vegetable, on their body to repel vampire bats (blood suckers). What is this vegetable ?
13. We all dial telphone almost everyday. Without looking at the telephone now, can you tell what letters of alphabet are missing ?
14. What was the highest title Julius Caeser aquired : King or Emperor or Dictator or President or Chairman of Senate ?
15. How much more light gets reflected from a full moon, as compared to a half moon ? Twice as much or 4 times or 7 times or more times ?
16. A deep sea fishing boat is in harbor, with its rope ladder, hanging by, just touching the water. The rungs of the ladder are 9" apart, and as the high tide set in, the water was rising at 6" per hour. After 5 hours how many rungs will be submerged ?
17. Which is the highest waterfall in the world ?
18. Why do people "float" in Dead Sea ?
19. Which is the largest lake in the world ?
20. Who ran the first "a mile within 4 minutes" ?

## BILLION DOLLAR QUESTION

Q : What two numbers, neither containing a zero, when multiplied together, equals exactly 1,000,000,000 ?

## Answer to March issue question

Q : 'Dollar' is the currency in many countries. Can you name them ?

A : Dollar as the unit of currency is used in Australia, Barbados, Bahamas, Belize, Canada, Fiji islands, Guyana, Jamaica, Marshall, Micronesia, Singapore, Solomon islands, Taiwan (NT), Tonga, USA, Zimbabwe, Palau, and Trinidad-Tobago; Antigua, Dominica, Greneda, St Lucia, St Vincent- all use E.C. dollars and Liberia uses US dollars. (ANSWERS ON PAGE 10)

YOUTH COMMITTEE - Telugu Association of youths: ELECTIONS HELD ON APRIL 7, 1984.

PRESIDENTS: 1. MR. MADHU JONNADA (201) 267-1764, 2. MISS LAKSHMI RAO (212) 886-4647
VICE-PRESIDENT: MISS USHA RAGHUNATH (201) 463-0876; SECRETARY: MISS MADHAVI MANDURU (201) 238-2768
TREASURER: MISSS KALYANI MOHAN (212) 723-4641. PLEASE PARTICIPATE.

# మనీ కథ

ఎం. సుబ్బరామిరెడ్డి

అది మద్రాసు మహానగరం. ఆ రోజు ఆదివారం. మెడికల్ కాలేజీకి సెలవు కావటంతో ఫైనల్ ఇయిర్ కృపానిధి తన స్వగ్రామానికి బయల్దేరాడు. దొరబాబులా తయారయి బస్‌స్టేజీ వద్ద కొచ్చాడు. పల్లవన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ డీలక్స్ కోచ్ అప్పుడే వచ్చింది. పది మైళ్ళలోని సమీప పాళెంకు టిక్కెట్ తీసికొన్నాడు.

సీట్లో కూచోగానే బస్ కున్న టేప్ పాటలు విప్పసాగింది. ప్రయాణీకుల అభిరుచి, భాషలను బట్టి ఒక్కొక్క పాటే తరుముకొస్తున్నది

తెలుగువారి జోలపాట 'జో అచ్యుతానంద జోజో ముకుంద' రాగానే కృపానిధి తన్మయంగా తొంగున్నాడు. ఒక్కొక్క టేప్ తిరుగుతున్నది. ఒక్కొక్కమారు వెనక్కి జరిగిపోతున్నది.

కాసేపటికి సుదూరపాళెం స్టేజీలో బస్సాగింది.

'మేలుకో! శ్రీరంగ' తెలుగు పాట వంతు వచ్చింది.

మేలుకున్నాడు కృపానిధి.

చూస్తే అది సుదూర పాళెం. మద్రాసుకు ఇరవై మైళ్ళలోని గ్రామం. అంటే తను టిక్కెట్ తీసుకున్న గ్రామం సమీపపాళెం దాటి పదిమైళ్ళు మాత్రమే వచ్చాడు. కలవరపడ్డాడు. కండక్టర్ ఈ రాజకుమారుణ్ణి గుర్తించి "మీరు సమీపపాళెం దిగాలి గదా" అన్నాడు

"అవును! పొరపాటయిపోయిందే అక్కడే దిగాలి. అదే మా వూరు. నిద్ర పోయాను. బస్సాగిందో లేదో అక్కడ మీరు కేకవేశారో లేదో నాకు వినపళ్ళేదు."

"బస్సేమో ఆగింది. నేను వూరుపేరు మూడు దఫాలు పిలిచాను. అసలు నేనీ కండక్టర్ కొలువుకు రాకముందు కోర్టువద్ద జమానుగా పనిచేసేవాణ్ణి. ఆ వృత్తిలో కూడా పిలిచినపేరునే మూడుమార్లు పిలవాలి. సరేలెండి ఎవరివల్లనైనా పొరపాటయిపోయింది. మీరు సమీప పాళెంపోవాలి గదా! ఇక్కడే దిగుండండి. బస్ టెర్మినస్ పోయివస్తుంది. సమీపపాళెం వద్దురుగాని" "మర్యాద ఇచ్చి మన్నన పొందండి." "ప్రజాసేవయే మా కర్తవ్యం" అన్నవి బస్సు కిరుప్రక్కల వ్రాయబడిన వినాదాలు.

మరో గంటకు అదే బస్సు రానేవచ్చింది. మిగతా ఎక్కే ప్రయాణీకుల్ని కూడా త్రోసి రాజని కండక్టర్ కృపానిధి కోసం వెతుకుతూన్నట్టు కనుపించాడు.

కాసేపటికి సమీప పాళెంలో దిగాడు కృపానిధి. డబ్బు ఇవ్వబోయాడు. కండక్టర్ వద్దన్నాడు. అతని సంస్కారానికి అమాయకత్వానికి ఇతని రాతిగుండె ద్రవించింది. ఆయన కాకీ బట్టలు కలగాపులగపు భాషతో ఈయన ఖరీదైన దుస్తులు, స్వచ్ఛమైన ఇంగ్లీషు భాషతో పోల్చిచూస్తే ఎంతో అగాథముంది.

అసలు కండక్టర్ వుద్యోగం కొన్ని అంశాలతో పోల్చిచూస్తే కలెక్టరు ఉద్యోగం కంటె విలువైనది. జ్ఞాపకశక్తి, సమయస్ఫూర్తిమీద ఆధారపడింది కండక్టర్. నౌకరి. నిత్యం ఎందరో ప్రయాణీకులు ఎక్కుతుంటారు దిగుతుంటారు. కేవలం వారి ముఖ వర్చస్సు, అందం, ఆకారం ఆధారంగా డబ్బు వసూలు చేస్తాడు. కాని కండక్టర్ మేధతో బాటు ప్రయాణీకుని నీతిమీద కూడా నడవాలి ఈ ఉద్యోగం.

కాని ఎంతో ప్రతిభ, అనుభవం వున్న ఈ కండక్టర్ మోసం, అవినీతి అలుముకున్న ఈ డాక్టర్‌బాబు కృపానిధిముందు వెలవెలబోయాడు. ఎందుకూ కొరగాకుండా పోయాడు.

అసలు కృపానిధి గ్రామం సుదూర పాళెం. టిక్కెట్ కొన్నది సమీపపాళెం. అందుకే సమీప పాళెం సమీపించేప్పటికి నిద్రపట్టింది. అందుకే సుదూర పాళెం అల్లంత దూరంలో వుండగనే మెలకువ వచ్చింది. డబ్బుతోబాటు కండక్టర్ సానుభూతి కూడా మిగిలింది. బస్సు కొసకు పోయి వచ్చేలోగా ఇంటికి పోయాడు. పని పూర్తి చేసుకుని వచ్చాడు. దర్జాగా, బెట్టు సరిగా, గౌరవంగా కండక్టర్ ఆహ్వానంపై తిరిగి బస్సెక్కాడు. సమీపపాళెం దిగాడు. అక్కడినుంచి వేరే బస్సులో తన డబ్బుతో మద్రాసు చేరాడు. అంటే మద్రాసు నుంచి సమీపపాళెం, తిరిగి సమీప పాళెం నుంచి మద్రాసు వరకు మాత్రమే తన డబ్బు ఖర్చు చేశాడు. మిగతాదంతా బూటకపు అక్రమ ప్రయాణమే.

అసలింతకీ అంతటి ధనవంతుని బిడ్డే ఇంతటి స్వల్ప అల్ప సంకుచిత కార్యానికి ఒడిగట్టడం "మనీ" మిగుల్చుకోడానికా కాలేక కండక్టర్‌కు "మెదడుకు మేత" వేయడానికా అన్నదే తేలలేదు. ఇది తేలినా తేలకపోయినా ఇలాంటివారు పది మంది వుంటే బస్సు యాజమాన్యం మునుగుట మాత్రం ఖాయం. ●

—ఎం. సుబ్బరామిరెడ్డి

## పిడుగుల్ని పరిచయం చైబోతున్నా!

ఎన్నాళ్ళిలా నిశబ్దాన్ని ప్రసారం చేయడం?
ఎప్పట్లానే మౌనాన్ని ఎలా అనువదించడం?
నేనిప్పుడు—
ప్రజకి జ్వాలల్ని, పిడుగుల్ని పరిచయం
చెబోతున్నా!
ప్రజకి సంక్షుభితని, సముద్ర ఘోషని భాషగా
నేర్పుతున్నా!!

నేనిప్పుడు—
నాలోనే నేను ప్రవహిస్తూ
ఎదుటి భుజంలోకి
పిడికిళ్ళెత్తిన నినాదాల్లోకి
స్తబ్ధిత సర్పం కాటేయగా మూర్ఛిల్లిన
జన సముద్రంలోకి ప్రవహిస్తున్నా!
కెరటాల్ని కత్తులుగా ఎత్తుకొస్తున్న
జన సమూహంలోంచి ప్రసవిస్తున్నవాణ్ణి!
సమస్యలే
నేపథ్య సంగీతమైతే
నేనిప్పుడు ఉధృత వాతావరణాన్ని
గానం చేస్తున్న వాణ్ణి
చీకట్లోకి చొచ్చుకుపోతున్న
చూపుల్ని—
వణుకుతున్న ఆలోచనల్ని
తిరస్కరిస్తూ
అంటుకుంటున్న అడవుల్ని
ఆవిష్కరిస్తున్నవాణ్ణి.

—పి. మోహన్రాం ప్రసాద్

EVERY DAY IS A SALE DAY

BEST BUY IN TOWN

J.P. GENERAL GROCERS

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
(212) 639-6300

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
**Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.**

0184S1284
EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY
0184S 1284

## NATIONAL ASSOCIATION OF AMERICANS OF ASIAN INDIAN DESCENT (NAAAID)

NAAAID is a non-profit organization directed towards serving the cause of the U.S. citizens of Asian Indian descent. The primary objective of it is to bring the Asian Indian community into the social, political and economic mainstreams of the USA. NAAAID is also committed to protect the community from any form of prejudice and discrimination.

NAAAID was founded in 1980 in Philadelphia by Dr. Jan Pillai, a Professor of Corporate Law at Temple University. Since then, thanks to a number of dedicated members it has accomplished the following:

. Fought for and obtained Minority Status for the Asian Indian Community - better job opportunities, education and SBA loans and a fair share in local, state and federal contracts.
. Established Asian Indian Chamber of Commerce. Delivered free seminars to close to 1000 individuals.
. Established federally recognized Political Action Committee.
. Office in Philadelphia for assistance.

FUTURE PLANS:

. Fifth Convention in Atlantic City, NJ addressed by Government Officials and Political leaders of USA.
. Physicians and Medical Professionals' chapter to obtain rightful existence.
. Small business seminars for the benefit of prospective enterpreneurs.
. Promotion of Youth Forum.
. Protection of Civil Rights.

THE MEMBERSHIP OF NAAAID REQUESTS YOU TO ATTEND ITS NATIONAL CONVENTION AT ATLANTIC CITY, NJ ON JUNE 9TH. LIVE ENTERTAINMENT IS ALSO PLANNED. IF YOU WANT TO BECOME A MEMBER PLEASE WRITE TO NAAAID, P.O. BOX 28720, PHILADELPHIA, PA 19151. (215) 877-7722. (The above information was provided by Dr. Murali Gavini).




# TAJ MAHAL

**BOUTIQUE & SUPERMARKET**

4811 Stelton Road
South Plainfield, New Jersey 07080
**201-753-0620**

Opposite Japan Saree Palace, Piscataway, New Jersey

ONE STOP SHOPPING CENTER

Quality Groceries, Telugu Audio Cassettes, More than 90 Telugu Video Movies, Largest Selection of quality sarees at very Competitive Prices.

**HOURS: Tuesday to Saturday 12:00 to 8:30 P.M.**
**Sunday 12:00 to 7:00 P.M.**
**CLOSED MONDAYS**

03845 0884



# SAVE TAXES

CONSULT

**DAMA VENKAIAH**

FOR

Tax Planning
Accounting Services
Tax Preparation
Audit Representation
IRA/KEOGH Plans
Personal Financial Planning
Deferred Annuities
Tax Advantaged Investments
Income Splitting Devices
Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

01848 1284

ANSWERS TO TELUGU JYOTHI'S 20 QUESTIONS

1. Dandelions.
2. Congressional Medal of Honor.
3. Hamilton.
4. Leonardo de Vinci, the famous Italian painter. Knife and cutting objects a sharp edge was knownto mankind for centuries before Leonardo found the use of two sharp edges in opposite direction.
5. When Madhav sipped the second coffee, it was obviously sweet and so he guessed that the waiter brought the same coffee.
6. Rs 13212.
7. An ostrich.
8. Niagara Falls ! The brim is receeding at the rate of 2½ feet per year.
9. December : On 7th Dec 1941 , Japan executed the most famous (or most infamous) attack at Pearl Harbor and caused millions of dollars of damage to America. America was caught like a sitting duck and USA had intelligence reports to such possibility at least 48 hours before.
10. No. Although most birds build or utilise other birds' nests, some sea birds, like auks and murres do not build or utilise nests.
11. Yes. They have no eyelids and they sleep with eyes open. They go to bottom or a safe place and 'relax' and they come out of sleep with slight disturbance.
12. Garlic !
13. The letters Q and Z.
14. Dictator for life !
15. About 7 times. This is because the mountains in the moon cut a large part of the light, when it is'half'moon.
16. None ! The boat rises as the water rises.
17. Angel in Venezuala.
18. Water in Dead Sea has a very high concentration of minerals whereby the specific gravity is increased and so people are supposed to 'float'.
19. The Capsian Sea in USSR.
20. Roger Bannister of England, now a Cardiologist, in 1960.


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

# MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

## NEWS

1. We are glad to report that Miss Uma Chalikonda (daughter of Mr. Ramakrishna and Mrs. Vijaya) is one amongst the 10 from the State of New Jersey Secondary Schools who won a Union Carbide fellowship to attend congressional sessions in the Washington Capitol. Our congratulations to her.
2. We are happy to report that Miss Aruna Sannuti (daughter of Dr. Pulliah and Mrs. Suseela) has won a National Merit Scholarship. She has also been accepted in 6 major medical schools in the United State. We wish her success in her endeavors.

---

ఏప్రిల్ 7వ జరిగిన ఉగాది కార్యక్రమములో ఈక్రింది వారు కూడా పాల్గొన్నారు. (In addition to the published program)
శ్రీకృష్ణప్రణయం: రుక్మిణి: కుమారి శాంతి యార్లగడ్డ; కృష్ణ: కుమారి వెంకటలక్ష్మి ఆడినారు, సత్యభామ: కుమారి ప్రసన్నలక్ష్మి ఆడినారు, రాధిక: కుమారి రాధిక ఆడినారు.
Pilgrim dance లో కుమారి కరుణా చలసాని, కుమారి శేషకళ, శ్రీకళ దయానిధి, కుమారి భారతీ చిమ్మిరి. పాట సమకూర్చినవారు: శ్రీమతి ఉంజూరి. నృత్యనిర్దేశకుడు: శ్రీ కృష్ణకుమార్.
ఈక్రిందివారు షడ్రసోపేతమైన విందు సమకూర్చారు:

శ్రీమతులు

| | |
|---|---|
| లక్ష్మి బులుసు | జ్యోతి రావు |
| లక్ష్మి పరిటాల | విజయలక్ష్మి చిమ్మిరి |
| సావిత్రి జొన్నాడ | కృష్ణా దయానిధి |
| భారతీ కొండిశెట్టి | వసుంధరా రావు |
| నిర్మల ఉక్కపెద్ది | పద్మ తియ్యాల |
| ప్రభ రఘునాథ్ | లక్ష్మి తంగిరాల |
| భారతీ భావరాజు | రేవతి ఉన్నవ |
| లక్ష్మి బండారు | ఇరావతి చెలికొండ |
| సుశీల సన్నుతి | కామాక్షి పసుమర్తి |
| వసుంధర వంగీపురం | సరళా దయానిధి |
| విజయ చలికొండ | కుమారి కృష్ణా దామా |
| అంబా రావు | |

వీరందరికీ కృతజ్ఞతలు


For your dining pleasure
Visit
INDIA RESTAURANT
VEENA
(212) 672-0100
VEGETARIAN & NON-VEGETARIAN CUISINE
VEENA THALI ...ONLY $4.95
75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373
closed on mondays
(212) 672-0100
—
02845 0185


లాగుతుండే బుడ్డి
తరుగుచుండే కొద్ది
మెదడు మేయును
గడ్డి
ఓ కూనలమ్మ
—ఆరుద్ర

## జోకాభిరామాయణం

బడికెళ్ళనని మారాంచేస్తున్న పదేళ్ళ కొడుకు బుజ్జినిరాజకీయనాయకుడైనతండ్రి బుజ్జగిస్తూ "నువ్వు బడికెళ్ళి బాగా చదువు కుంటే నీకు మంచి బట్టలుకొనిస్తాను. నీకు స్కూల్ కెళ్ళడానికి విమానం కొనిస్తాను" అన్నాడు.

దానికి బుజ్జి అనబడే పిసింద్రీ— "పో నాన్నా, నీ మాటలు నమ్మడానికి నేనేం ఓటర్నికాను" అనేశాడు.

❁

టీచర్ : "ఏరా గోపీ! నేను అందంగా ఉన్నాను అనేది ఏ కాలం?"

గోపీ: "భూతకాలం" అన్నాడు ఠక్కున.

❁

"ఏమండీ! ఈ మధ్య మనం విజయవాడ వెళ్ళినపుడు ఏదో హోటల్లో దిగాం గదా, ఏ హోటలండీ అది" అంది కోటేశ్వరమ్మ తన భర్తతో—

"నాకూ గుర్తుకు రావటంలేదే. మనం తెచ్చిన ప్లేట్లమీద ఉంటుంది చూడు" అన్నాడప్పుడు ఆమె భర్త.

❁

"ఏమిటి కమలా, పోయినసారి నేను చూసినప్పటికంటె బాగా చిక్కిపోయావు?" అంది విమల.

"ఏంలేదే మావారు ఊరెళ్ళారు? పని మనిషి వంట నాకు సయించటంలేదు" అంది గోముగా కమల.

—జి. శంకర్ బాబు, హైదరాబాద్


For Your Legal Needs in the Tri-State Area
RADHIKA S. NAGUBANDI
ATTORNEY AT LAW
49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- Admitted to practice law in NY, NJ, CT & MN
- Juris Doctor (cum laude), Hamline School of Law, MN
- Recipient of American Jurisprudence Awards
- Bachelor of Laws, Andhra University, India

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY.
(914) 634-3696 — (914) 634-4004 (evenings)
018451284

THE CLASSICAL MUSIC LOVERS OF SOUTH JERSEY
AND
THE TELUGU FINE ARTS SOCIETY, INC.
PROUDLY PRESENT **AN EVENING OF CARNATIC MUSIC**

BY **Sri P.S. NARAYANASWAMY (VOCAL), Sri KANDADEVI ALAGIRISWAMY (VIOLIN), Sri T. BHAKTHAVATSALAM (MRIDANGAM).** Sri Narayanaswamy is a disciple of Semmangudi Srinivasa Iyer.

**ON SATURDAY, MAY 12, 1984 AT 7 P.M. AT FOOD SCIENCES AUDITORIUM, RUTGERS UNIVERSITY, NEW BRUNSWICK, NEW JERSEY. DONATION: ADULTS $6.00, CHILDREN/STUDENTS $4.00.**

Directions: NJ. Turnpike Exit 9 to 18 West to 1 South or Garden State Parkway to Exit 130 to 1 south or Route 287 to 1 South.

Route 1 South after Sears take exit to College Farm Road, in New Brunswick. Bear right and after 2/10 mile find the building on your right.

From 1 North after 130 intersection and Johnson & Johnson Personal Products, Take College Farm Road exit and follow the above directions.

**FOR INFORMATION: (201) 846-9686, (201) 267-1764, (201) 873-2420, (201) 463-0876.**
Plenty of free parking available.

******************************************************************************************

మే 19, 1984 .. తెలుగు కళాసమితి వసంతాగమన సంరంభము ......" మే 19, 1984.

**MAY 19, 1984..THE TELUGU FINE ARTS SOCIETY GETS READY FOR SPRING..MAY 19, 1984.**

**at HINDU TEMPLE SOCIETY AUDITORIUM, 45-57 BOWNE STREET, FLUSHING, NY 11355. (212) 461-9757.. lobby phone.**

4.30 - 6.00 PM సత్యనారాయణ పూజ ; శ్రీ దామా వెంకయ్య గారి నిర్వహణ : కథ ఇంగ్లీషులో
Sathyanarayana Pooja, Story rendering is in English.
SPONSORED BY SRI DAMA VENKAIAH.

6.15 - 6.45PM చర్చ: వేసవిలో మన పిల్లల కార్యక్రమములు
Discussion: What do we do for our youth in Summer?

6.45 - 7.15PM లలిత సంగీతము : శ్రీమతులు కొత్త సేమంతిని, ప్రభ రఘునాథ్; కుమారీలు ఉష రఘునాథ్, ఉమారాధ మెంపటి, లీలా రామనాథం; శ్రీ చలికొండ దుర్గాప్రసాద్ మొదలగువారు

7.15 - 7.45PM విందు - పిల్లలకు ; పెద్దలు : భాలా ఖానే
Dinner for Children; Adults: Anything & Everything

7.45 - 8.15PM విందు - అందరికి ; యువజన సభ
Dinner for All; Youth Committee Meeting.

For Additional Information: (201) 267-1764, (212) 762-7173, (212) 886-4647.

*Please Patronize Our Advertisers*
*your comments and suggestions are appreciated*

మా ప్రకటనదారులను ఆదరించండి
మీ అభిప్రాయములు, సలహాలు మాకు కావాలి
సభ్యత్వము స్వీకరించండి ; జ్యోతిని పటిష్ఠం చేయండి



**Happy New Year Compliments of**

**Burra International, Inc.**
**Investment • Marketing • Consulting**

**7 West 18 Street**
**New York, NY. 10011**